

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

మంగళవారం 26, ఆగస్టు 2025 పేజీలు - 8


## ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

*నల్గొండ జిల్లా బ్యూరో*



ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు ప్రాధాన్యతనివ్వాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం నిమిత్తం జిల్లా నలుమూలల నుండి ప్రజలు ఫిర్యాదులను సమర్పిస్తారని, అధికారులు వాటిని క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ఒకవేళ సమస్య పరిష్కారం కాకపోతే అందుకు గల కారణాలను ఫిర్యాదు దారుకు తెలియజేయాలని చెప్పారు. ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించడం వల్ల ఫిర్యాదుదారులకు మేలు జరుగుతుందని అన్నారు. జిల్లా స్థాయిలో పరిష్కారం కాని వాటిని పై స్థాయికి పంపించాలని, ఆ విషయాన్ని ఫిర్యాదుదారుకు తెలియజేయాలని చెప్పారు. ప్రజావాణి ఫిర్యాదులతో పాటు, రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులను కూడా సకాలంలో పరిష్కరించాలని, ఫిర్యాదుల పరిష్కారంలో ఎక్కడ జాప్యం చేయొద్దని, జిల్లా, డివిజన్, మండల స్థాయిలో ఇదే వరవడిని కొనసాగించాలని చెప్పారు. కాగా ఈ సోమవారం మొత్తం 85 ఫిర్యాదులు రాగా, వాటిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 50, ఇతర శాఖలకు సంబంధించి 35 పీర్యాదులు వచ్చాయి. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్పెషల్ కలెక్టర్ సీతారామారావు, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు.

## పోస్టల్ సేవలు ఇక 'స్పీడ్' !

### సెప్టెంబరు 1 నుంచి 'రిజిస్టర్ పోస్టు'కు మంగళం





నల్లగొండ ప్రతినిధి, మేజర్‌న్యూస్ : రిజిస్టర్ పోస్ట్.. కొరియర్, ఆన్‌లైన్ సదుపాయాలు లేని రోజుల్లో ప్రజలకు తపాలా శాఖ అందించిన అత్యుత్తమమైన సేవ. నిరుద్యోగులకు ఇంటర్వ్యూ కాల్ లెటర్ రావాలన్నా.. ఉద్యోగం వచ్చిందన్న సమాచారం తెలుసుకోవాలన్నా.. బంధుమిత్రులకు ప్రధాన వర్తమానం, సంస్థలు, కార్యాలయాలకు ముఖ్యమైన పత్రాలు పంపాలన్నా.. ఒకప్పుడు అదే ఆధారం.ఓ రకంగా చెప్పాలంటే..

***రిజిస్టర్ పోస్ట్ అంటే ఓ భరోసా !***

తపాలా శాఖ పరిధిలోని 'రిజిస్టర్ పోస్ట్' ఆయా రంగాల్లో ప్రధాన పాత్ర పోషించింది. స్మార్ట్‌ఫోన్లు, అంతర్జాలం లేని రోజుల్లో ప్రజల జీవితాలతో అది విడదీయరాని బంధాన్ని ఏర్పరచుకుంది. ముఖ్యమైన పత్రాలు, వస్తువులను ఒకచోటు నుంచి మరోచోటుకు సురక్షితంగా,నమ్మకంగా పంపించడానికి ప్రధాన మార్గంగా నిలిచింది.రాఖీలు, చిన్నచిన్న వస్తు సామగ్రి, లీగల్ నోటీసులు, అపాయింట్‌మెంట్ లెటర్లు,బ్యాంకింగుకు సంబంధించిన పత్రాలు..ఇలా ఎన్నో విలువైనవాటిని పంపడానికి ఎంతగానో ఉపయోగపడింది. పంపిన వస్తువులు, పత్రాలు అవతలివారికి చేరినట్లు రసీదు పొందితే.. 'హమ్మయ్య' అని గుండెలపై చేయి వేసుకుని పడుకునే వారెందరో ఆ రోజుల్లో.అలాంటి తంతి తపాలా సేవలు ఇక 'గతం' కానున్నాయి. సెప్టెంబరు 1వ తేదీ నుంచి 'రిజిస్టర్ పోస్ట్' సేవలను బంద్ చేస్తున్నట్లు భారత తంతి తపాలా శాఖ ప్రకటించింది. దాని స్థానంలో స్పీడ్ పోస్ట్‌ను అందుబాటులోకి తీసుకురానుంది.

***కాలానుగుణంగా మార్పులు...***

మారుతున్న కాలానికి అనుగుణంగా తంతి తపాలా శాఖ కూడా మారుతోంది. ప్రైవేటు సంస్థలతో పోటీపడుతూ ఇప్పటికే ఎన్నో సేవలను ప్రవేశపెట్టి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకున్న పోస్టల్ శాఖ అంతే వేగంగా స్పీడ్ పోస్ట్ విధానానికి శ్రీకారం చుడుతోంది. బ్రిటిష్ కాలం నుంచి కొనసాగుతున్న రిజిస్టర్ పోస్ట్ సేవలను స్పీడ్ పోస్ట్‌లో కలుపుతున్నట్లు భారత తంతి తపాలా శాఖ ప్రకటించింది. ప్రజలు తాము పంపిన వస్తువులు, పత్రాలు ఎక్కడి వరకూ చేరుకున్నాయనే సమాచారాన్ని తెలుసుకునే వెసులుబాటు కల్పించడానికి ట్రాకింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొస్తోంది. ఈ సౌకర్యం రిజిస్టర్ పోస్టులో లేదు.నూతనంగా తీసుకొస్తున్న స్పీడ్ పోస్ట్ విధానంతో తంతి తపాలా శాఖ అధునాతన కొరియర్ వ్యవస్థలకు పోటీగా సేవలు అందిస్తుందన్న అభిప్రాయాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.

***నల్లగొండ ఉమ్మడి జిల్లాలో ఇలా....***

నల్లగొండ ఉమ్మడి జిల్లాలో 2 డివిజన్లు నల్లగొండ ,సూర్యాపేట పట్టణాల్లో ప్రధాన తపాలా కార్యాలయాలు ఉన్నాయి. వీటితోపాటు నల్లగొండలో 22 సూర్యాపేటలో 21, భువనగిరిలో 12 ఉప శాఖ పోస్టాఫీసులు ప్రజలకు అందుబాటులో ఉన్నాయి.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

### యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : సోమవారం యాదగిరి గుట్ట మండలం బావుపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులనుపరిశీలించిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్. గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని, అవి ఏఏ దశలో ఉన్నాయో ఇప్పటి వరకు ఎన్ని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరిగాయని, జరిగినంత వరకు లబ్ధిదారుల అకౌంట్‌లలో డబ్బులు జమ అయ్యాయా అని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి కావాల్సిన సిమెంటు, ఇటుక, స్టీల్ కూడా తక్కువ ధరలకు ఇచ్చేలా చూడాలన్నారు. ఇంటి నిర్మాణానికి కావాల్సిన ఇసుక కూడా ప్రభుత్వమే ఇస్తుందని అన్నారు. మేస్త్రిలు కూడా నిర్ణయించిన ధర ప్రకారం ఇల్లు కట్టాలని, ఇల్లు కట్టుకునే లబ్ధిదారులు మేస్త్రిలకు ఎక్కువ ధర డబ్బులు ఇవ్వకూడదని అన్నారు. ఇందిరమ్మ ఇంటి మంజూరీ కోసం, నిర్మాణంలో ఉన్న ఇండ్లకు అకౌంట్‌లలో డబ్బులు జమఅయ్యేటప్పుడు గానీ ఎవరైనా డబ్బులు అడిగితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, అట్టి వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి లబ్ధిదారుల దగ్గర నుండి డబ్బులు వసూలు చేస్తే ఉపేక్షించేది లేదని, అట్టి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఆత్మీయ భరోసా పథకం పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతు రావు



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం పెండింగ్ నిధులు వెంటనే విడుదల చేయాలని, పిలుపు సంస్థ ఆధ్వర్యంలో ప్రజా సంఘాల కూలీలు జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నమోదు చేయబడి 2023-2024 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసిన భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి అర్హులైన ఒక్కో కుటుంబానికి రెండు విడతలుగా ఒక్కో విడతకి రూపాయలు 6000/- చొప్పున సంవత్సరానికి 12000 /-లు ఆర్థిక సహాయం అందించాలని పథకం ఉద్దేశం ఈ పథకం 2025 జనవరి 26 నుండి అమల్లోకి వచ్చింది,గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న భూమిలేని నిరుపేద కుటుంబాలు వ్యవసాయ కూలీ పని మీదనే ఆధారపడి జీవనం సాగిస్తామని ఎలాంటి భరోసా లేని కుటుంబాలు మావి, రైతులకు రైతు భరోసా ఇస్తున్నట్లు తెలిపారు.కానీ కూలీలకు కూడా భరోసా కల్పించాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో రైతు స్వరాజ్య వేదిక ప్రతినిధి కొండల్ రెడ్డి, పిలుపు సంస్థ సిబ్బంది జానకి రామారావు,స్వప్న, రోజువారి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

26-08-2025 మంగళవారం

# గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

## పోచంపల్లి ఎస్ఐ భాస్కర్ రెడ్డి




భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పోచంపల్లి ఎస్ఐ భాస్కర్ రెడ్డి అన్నారు. సోమవారము భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో గణేష్ ఉత్సవాలపై వివిధ యువజన సంఘాల గణేష్ నిర్వాహకులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గణేష్ మండపాలు ఏర్పాటు చేసుకునే నిర్వాహకులు ముందుగా పోలీసు శాఖ అనుమతి తీసుకోవాలన్నారు. ఏ చిన్న సమస్య ఉన్నా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 100కు కాల్ చేయాలని చెప్పారు. పోలీసుల సలహాలు, సూచనలు పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలన్నారు. డీజేలకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతులు లేవని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి, ట్రాన్స్కో ఏఈ శ్రీనివాస్, అధికారులు, వివిధ యువజన సంఘాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ సుందర్‌నగర్‌లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు

## మద్యం, గంజాయి మత్తుతో జోగుతున్న యువకులు

## యువత మంచి మార్గంలో నడిచేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి.

## సామాజిక కార్యకర్త ఆకారపు సైదులు

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ పట్టణంలో పేరుకే సుందర్ నగర్ కాలనీఅని, వార్డు జనాభా సుమారు 2500 ఉంటే అక్రమంగా బెల్టు షాపులు 23 జోరుగా నిర్వహిస్తున్నారని మిర్యాలగూడ పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త ఆకారపు సైదులుఆరోపించారు. మిర్యాలగూడ పట్టణంలోని సుందర్ నగర్‌లో సోమవారం ఆకారపు సైదులు నివాసంలో కాలనీవాసులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సైదులు మాట్లాడుతూ మద్యం, గంజాయి మత్తులో యువకులు రాత్రివేళ కాలనీకి వచ్చే, పోయే వారి దగ్గర దౌర్జన్యంగా వసూలు చేస్తూ హంగామా సృష్టిస్తున్నారని ఆరోపించారు. అసాంఘిక కార్యక్రమాలకు కాలనీ నిలయంగా మారిందని, కొందరు పోకిరీలు మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ, అరాచకాలకు పాల్పడుతున్నారన్నారు. సుందర్‌నగర్ కాలనీ అతి సమీపంలోనే ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్ ఉందన్నారు. అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి బెల్టు షాపులు, గంజాయి మత్తు పదార్థాలు అరికట్టాలని, సుందనగర్ కాలనీ యువకుల జీవితాలు నాశనం కాకుండా కాలనీయువత మంచి మార్గంలో నడిపించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆకారపు సైదులు కోరారు. పోలీసులు సుందర్ నగర్ కాలనీలో ప్రత్యేక నిఘా ఉంచి అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయాలని కోరారు. ఈ సమావేశంలో పెరుమాండ్ల కుమారి, లక్ష్మమ్మ, వెంకటయ్య, మల్లయ్య, కొండల్, నీలకంఠం పాల్గొన్నారు.



# ఎర్రజెండా చేస్తున్న పోరాటాలలో భాగస్వామ్యమే

## అమరవీరులకు ఇచ్చే గొప్ప నివాళి

## మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి






మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ మండలం ఐలాపురం గ్రామ సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ గన్యా నాయక్ సంతాప సభను ఈరోజు నిర్వహించడం జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి మాజీ శాసనసభ్యులు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల హక్కుల కోసం,కార్మిక హక్కుల కోసం సిపిఎం నిర్వహించే పోరాటాలలో భాగస్వామ్య కావడమే అమరవీరులకు ఇచ్చి గొప్ప నివాళి అని వారు పేర్కొన్నారు.పేద ప్రజల హక్కుల కోసం కమ్యూనిస్టు పార్టీ నిర్వహించినటువంటి ప్రజా ఉద్యమాలలో జీవితాంతం అహర్నిశలూ పోరాడి, సిపిఎం నాయకత్వంలో కూలి వర్గాల హక్కులను కాపాడుతూ ప్రజాస్వామ్య బాటలో నడిచిన గన్యా నాయక్ త్యాగాలు నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. ఆయన చూపిన దారిలో నడవడం ద్వారానే పేదల జీవన ప్రమాణాలు మెరుగుపరచగలుగుతాం. సామాజిక న్యాయం సాధన కోసం, కూలి, రైతు, బడుగు వర్గాల ఆత్మగౌరవం కోసం ఆయన పోరాటం ప్రతి ఒక్కరికి ప్రేరణని వారు తెలిపారు.ప్రతి పేదవాడి కల నిజం కావాలంటే, ప్రతి కూలివాడి చెమట గౌరవం పొందాలంటే, మనమంతా అమరవీరుల స్ఫూర్తిని ఆచరణలో పెట్టాలని వారు పిలుపునిచ్చారు. ప్రజల హక్కుల కోసం, సమానత్వ సమాజం కోసం గన్యా నాయక్ ఆదర్శాలను అనుసరిస్తూ మన పోరాటాన్ని కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవి నాయక్, సిపిఎం సీనియర్ నాయకులు పగిడోజు రామ్మూర్తి, మండల కమిటీ సభ్యులు నాగేశ్వరరావు శ్రీనివాస్ రెడ్డి సిపిఎం సీనియర్ నాయకులు హనుమానాయక్ ఉపసర్పంచ్ వెంకటేశ్వర్లు,మాజీ ఎంపీటీసీ సాయన్న, మాజీ సర్పంచ్ సోమయ్య,కాళు నాయక్,చిన్న సాయన్న, కృష్ణ,శ్రీను, రూపలా, రఘు, ఆశీర్వాదం,అప్పారావు,బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మందుల సామెల్ పరామర్శ



తిరుమలగిరి మేజర్ న్యూస్ ః తిరుమలగిరి పట్టణ కేంద్రంలోని ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఎల్సోజు రామాచారి కుటుంబాన్ని సోమవారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ పరామర్శించారు. అనంతరం వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, తుంగతుర్తి మీడియా ఇన్‌చార్జి కందుకూరి లక్ష్మయ్య, ఎల్సోజు శ్రీను, రాము తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో రైతులకు యూరియా అందించాలి

## సీపీఎం



నిడమనూరు, మేజర్‌న్యూస్ : సకాలంలో రైతులకు యూరియా అందించి పంట పొలాలను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్‌లు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం నిడమానూరు మండల కేంద్రంలో పార్టీ జిల్లా కమిటీ పిలుపుమేరకు మండల వ్యవసాయ అధికారి కార్యాలయం వద్ద మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం వ్యవసాయ అధికారి మునికృష్ణయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి సరిపడా యూరియా అందించడంలో వివక్ష చూపిస్తుందన్నారు. నాట్లు వేసి నెలరోజులు గడుస్తున్నా యూరియా దొరకక రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. యూరియా కొరకు రైతులు రోజు చెప్పులు అరిగేలా తిరుగుతున్నారని, అరకొరగా వచ్చే యూరియా కొరకు రోజంతా లైన్లో నిలబడి ఒకటి, రెండు బస్తాలు దొరకడమే గగనం అయిపోయిందని, సొసైటీల ద్వారా వచ్చిన యూరియాను అధికార పార్టీ నాయకులు, సొసైటీ డైరెక్టర్లు కాజేస్తున్నారని సామాన్య రైతులకు కష్టతరంగా మారిందన్నారు. యూరియా బ్లాక్ మార్కెట్ దందా నడుస్తుందని ఫర్టిలైజర్ షాపులలో ఇష్ట రాజ్యాంగ అధిక ధరలకు విక్రయిస్తూ, పైగా ఇతర పురుగు మందులు కూడా కొనుగోలు చేయాలని నిబంధనలు పెట్టి రైతులను దోచుకుంటున్నారన్నారు. రాష్ట్రానికి కావాల్సినంత యూరియా అందించడంలో బిజెపి ప్రభుత్వం, బిజెపి యేతారా ప్రభుత్వాల రాష్ట్రాల పైన వివక్ష చూపిస్తుందని, కేంద్రం నుంచి కావాల్సినంత యూరియా రాబట్టడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోరాడాలన్నారు. ఖరీఫ్‌కు ముందు ప్రభుత్వం,అధికారులు కావలసినంత యూరియా అందుబాటులో ఉందని రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదని పేర్కొన్నారని, ఇప్పుడు ఆ యూరియా నిల్వలు ఏమైపోయాయని వారు ప్రశ్నించారు. దళారులు, వ్యాపారస్తులు అక్రమ నిలువలు చేసి, అధిక ధరలకు విక్రయిస్తున్నారని, అటువంటి వారిపైన తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మలికంటి చంద్రశేఖర్, నల్లబోతు సోమయ్య, కుంచెం శేఖర్, వింజమూరు శివ, వెంపటి మహేష్, ముత్యాల కేశవులు, పాలోజు సుదర్శన్, తోటపల్లి బాల నారాయణ, కోదండ చరణ్ రాజు, నడ్డి నాగరాజు, బొడ్డు లింగయ్య, కోమండ్ల ఆంజనేయులు, విష్ణు, గణపతి సైదయ్య, కొమ్ము వేణు, కిషన్, నాగిళ్ల రాజయ్య,అన్నేబోయిన లక్ష్మయ్య, కంచర్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## టోరెంటో నగరంలో యాదగిరిగుట్ట

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవం



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయానికి ఎప్పటికప్పుడు ప్రపంచవ్యాప్తంగా భక్తులు భారీ ఎత్తున తరలివస్తున్నారు. కాగా దేశంలో, రాష్ట్రాల్లో ప్రపంచం లోని అనేక దేశాల్లో యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్స వాలను తరచుగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా తెలంగాణ కెనడా అసోసి యేషన్ వారి ఆహ్వానం మేరకు ప్రభుత్వ అనుమతులతో ఆదివారం టొరంటో నగరంలో శ్రీ స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించ డమైనది. ఇట్టి కళ్యాణోత్సవంలో టొరంటో ఎంపీపీ దీపక్ ఆనంద్‌తో పాటు అశేష సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ స్వామి వారి కృపకు పాత్రులైనారు. ఈ కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ అర్చకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కాగా అర్చకులు స్వామివారి కళ్యాణం అనంతరం భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# రైతులకు తక్షణమే యూరియా అందించాలి

## పంటల దిగుబడులను కాపాడాలి

## సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా




మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : రైతులకు తక్షణమే యూరియా అందించి పంట పొలాలను కాపాడాలని సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా సోమవారం స్థానిక ఏ ఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో 15 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా కేంద్రం కేవలం 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించిందని ఇప్పటి వరకు కేవలం 5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే అందించిందన్నారు. యూరియా కొరత తీవ్రంగా ఉందని, పంటలు సాగు చేసుకొని రైతులు యూరియా కోసం ఎదురుచూస్తున్నారన్నారు. నెల రోజులుగా సొసైటీల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న యూరియా దొరకటం లేదన్నారు. ఇప్పటికే పంట ఏపుగా పెరుగుతుందని ఇలాంటి సమయంలో యూరియా చల్లక పోతే పంట నష్ట పోయే అవకాశం ఉన్నదని దాని ఫలితంగా పంట దిగుబడి తగ్గుతున్నదని అవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే రెండు దఫాలుగా యూరియా చల్లాల్సిండిగా యూరియా కొరత కారణంగా ఒకసారి కూడా చల్లలేదని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఇదే సమస్య తీవ్రంగా ఉందని, రాష్ట్రానికి కేటాయించిన యూరియాను తెప్పించడంలో బిజెపి ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న యూరియా కొరత తీరలేదని విమర్శించారు. సకాలంలో రైతులకు యూరియా అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం యూరియా పంపిన విషయంలో సాకులు చెప్పి తప్పించుకుంటుందని, ఇలాంటి విషయాల్లో కూడా మత రాజకీయం చేస్తుందని ధ్వజమెత్తారు. రైతులుగా అవసరమైన యూరియాను అందించేందుకు కేంద్ర మంత్రులు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి అవసరమైన ఏరియా తెప్పించాలని డిమాండ్ చేశారు. వచ్చిన యూరియా రైతులకు ఇబ్బందులు పెట్టకుండా అందించాలని సూచించారు. యూరియా కొరత నివారించకపోతే భవిష్యత్తులో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రవి నాయక్, పట్టణ వన్ టౌన్ టూ టౌన్ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, భావండ్ల పాండు, తిరుపతి రామ్మూర్తి, ఊర్మిళ, అరుణ, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, గోవింద్ రెడ్డి, గోవర్ధనా, కందుకూరి రమేష్, చౌగాని వెంకన్న, కృష్ణయ్య ఏసు, పులమ్మ, రాజ్యం, కరీం, లతీఫ్ పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధులు లేక గ్రామాల్లో స్తంభించిన పరిపాలన

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః గ్రామాల్లో ప్రజాప్రతినిధులు లేక పరిసాలన స్తంభించిందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్‌లు అన్నారు.సోమవారం స్థానిక అమరవీరుల స్మారక భవనంలో సిపిఎం మండల కమిటీ సమావేశం ఆవుల సైదులు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో అపష్కృతంగా ఉన్న సమస్యలపై ఇంటింటి సర్వే చేసి సమస్యలను వెలికితీసి సమస్యల సాధన కోసం పోరాటాలు చేపడుతున్నట్లు ఆ పోరాటాల్లో ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అంతర్గత రోడ్లు, మంచినీళ్లు, విద్యుత్ వంటి అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్ర మంలో తంగెళ్ల వెంకటచంద్ర, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, సిద్ధిల వెంకటయ్య, మాదూరి నరసింహాచారి, నట్టె వెంకటేశ్వర్లు, వెల్లంశెట్టి వీరస్వామి పాల్గొన్నారు.



# రెండు కాదు ఒక్క సంవత్సరంలోనే పూర్తి చేయాలి

## కోదాడకు మంజూరైన జవహర్ నవోదయ పాఠశాల

## భవన పనులు ప్రారంభం పై మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సమీక్ష

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ నియోజకవర్గానికి మంజూరైన జవహర్ నవోదయ విద్యాలయ భవన నిర్మాణాన్ని నిబంధనల ప్రకారం రెండు సంవత్సరాలలో కాకుండా ఒక సంవత్సరంలో నే పూర్తి చేసి పేద విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. ఆదివారం రాత్రి పొద్దుపోయిన తర్వాత హైదరాబాద్ లో సంబంధిత శాఖ అధికారులతో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డితో కలిసి సమీక్ష చేశారు. భవన నిర్మాణ పనులకు త్వరలో శంకుస్థాపన చేసి నాణ్యమైన విద్యా సదుపాయాలు కల్పించేందుకు పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. భవన డిజైన్లు, ఆర్కిటెక్చరల్ లేఅవుట్లు తుది నిర్ణయాలు, నిర్మాణ కాలపట్టికల వేగవంతపై చర్చించారు. భవనాల ఎలివేషన్ నాణ్యమైన వాస్తు శిల్పం ప్రతిబింబించాలని, ప్రాంగణం విద్యార్థులకు ఆకర్షణీయంగా ఉండాలని మంత్రి తెలిపారు.మొత్తం 19.12 ఎకరాల స్థలాన్ని విద్యా భవనాలు, హాస్టళ్లు, సిబ్బంది నివాసాలు, వినోద వేదికల కోసం సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి మాట్లాడుతూ భవన ప్రణాళికల్లో విద్యార్థులకు అనుకూలమైన మార్పులు చేయాలని సూచించారు. విద్యార్థుల సౌకర్యం, భద్రత, శ్రేయస్సు దృష్ట్యా ప్రతి సౌకర్యం ఉండాలని అధికారులకు సూచించారు. ప్రతిష్ఠాత్మక జవహర్ నవోదయ విద్యాలయం, కోదాడలోని కెఆర్ఆర్ డిగ్రీ కాలేజీ సమీపంలో 19.12 ఎకరాల విస్తీర్ణంలో నిర్మాణం జరుగుతుంది అని,కేంద్ర ప్రభుత్వం 50 కోట్లను మంజూరు చేసింది అని తెలిపారు. టెండర్లు కూడా ఫైనల్ అయ్యాయి కనుక ఒక సంవత్సరం లోపల పాఠశాల ప్రారంభించేందుకు మంత్రి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ లాజిస్టిక్ సపోర్ట్ అందిస్తున్నారని, అవసరమైన భూసమీకరణ, సామగ్రి ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు.జవహర్ నవోదయ విద్యాలయాలను 1986లో అప్పటి ప్రధానమంత్రి



రాజీవ్ గాంధీ గ్రామీణ ప్రతిభావంతుల విద్యార్థులకు ఉచిత, నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ప్రారంభించారని, విద్యా మంత్రిత్వశాఖ పరిధిలోని నవోదయ విద్యాలయ సమితి వీటిని నిర్వహిస్తుందని, దేశవ్యాప్తంగా 650కి పైగా పాఠశాలలు నడుస్తున్నాయని మంత్రి ఉత్తమ్ తెలిపారు. జిల్లా కలెక్టర్ విద్యాలయ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్‌గా ఉంటారని కోదాడ జేఎన్‌విలో ఆరో తరగతి నుండి 12వ తరగతి వరకు సీబీస్ సిలబస్‌లో ఆంగ్ల మాధ్యమంలో ఉచిత విద్య అందించబడుతుందని ప్రతి సంవత్సరం 80 మంది విద్యార్థులకు ప్రవేశం కల్పిస్తారని వసతి, భోజనం, పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, షూస్, స్కూల్ బ్యాగులు, స్టేషనరీ ఉచితంగా అందజేయబడతాయని విద్యార్థులు మరియు సిబ్బందికి పూర్తి స్థాయి నివాస సదుపాయం ఉంటుందని తెలిపారు.ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎన్ వి ఎస్ హైదరాబాద్ డిప్యూటీ కమిషనర్ అభిజిత్ బెరా, జెవివి ఖమ్మం ప్రిన్సిపల్ కే. శ్రీనివాసులు, ఎన్బీసీసీ (హైదరాబాద్) డీజీఎం అబ్దుల్ రహీమ్ మరియయే ఇతర సీనియర్ అధికారులు సమావేశానికి హాజరయ్యారు.

# నష్టపరిహారం ఇచ్చేంత వరకు పనులు ఆపాలి

## – బ్లాస్టింగ్‌తో ఇండ్లకు బీటలు

## – మాకు దిక్కు లేకుండా చేయకండి

## – కాంట్రాక్టర్ బెదిరిస్తున్నాడు

## – మాకు న్యాయం చేయగలరు





చింతలపాలెం,మేజర్‌న్యూస్ః ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ ఎత్తిపోతల పథకం పైపులైన్ పనులు వెల్లటూరు గ్రామంలో వివాదానికి దారితీసాయి. పైపులైన్ తవ్వకంలో భాగంగా కాంట్రాక్టర్ బ్లాసింగ్ చేయడంతో అనేక ఇండ్ల గోడలు బీటలు పడినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. బ్లాసింగ్ ఆపాలని అడగగానే కాంట్రాక్టర్ ఇది ప్రభుత్వ పని నీ దిక్కున చోటు చెప్పుకో అంటూ బెదిరించాడని దాసు గోవిందయ్యలక్ష్మి తెలిపారు. దీంతో గ్రామస్తులలో ఆగ్రహం వ్యక్తమవుతోంది. గ్రామ ప్రజల ఆందోళనలపై ఆర్డీవో వచ్చి నష్టాన్ని అంచనా వేసి ఎస్టిమేషన్ వేయిస్తామని హామీ ఇచ్చారు. కానీ అధికారులు వెళ్లిపోగానే పనులు మళ్లీ ప్రారంభించడంతో స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. దాసు గోవిందయ్య మాట్లాడుతూ మా ఇండ్లు పగిలిపోతున్నాయి ఎంతో కష్టపడి వేసుకున్న బోర్లు బ్లాస్టింగ్‌తో పూడి నీళ్లు కూడా రావడం లేదని జీవనాధారం దెబ్బతింది. నష్టపరిహారం ఇవ్వకపోతే పనులు జరగనివ్వం. మాకు దిక్కు లేకుండా చేయకుండా ఇప్పటికైనా న్యాయం చేయాలి. న్యాయం చేసిన తరువాతే పనులు మొదలుపెట్టాలని అందుకు ప్రభుత్వం సహకరించాలని కోరారు.

## కొండమడుగులో 120 సర్వే నెంబర్‌లోని ఏడెకరాల ప్రభుత్వం భూమిని

# పేదల ఇంటి స్థలాల కోసం కేటాయించాలి

## సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్

బీబీనగర్,మేజర్,న్యూస్ః మండలంలోని కొండమడుగు గ్రామంలోని సర్వే నెంబర్ 120లోని ఏడెకరాల ప్రభుత్వ భూమిని పేదల ఇండ్ల స్థలాలకు కేటాయించాలని అదేవిధంగా నిర్మాణమై శిథిలావస్థకు చేరుతున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను వెంటనే పేదలకు కేటాయించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు చంద్రారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఈ మేరకు కొండమడుగు గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేష్‌కు సిపిఎ గ్రామశాఖ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ అయిన కొండమడుగు పారిశ్రామిక ప్రాంతం కావ డంతో స్వంత స్థలాలు లేని పేదలు మార్కెట్లో ఉన్న ధరలతో పోటీ పడలేక స్వంత స్థలాలు కొనుగోలు చేసుకునే స్థితిలో లేరని అన్నారు.ఇతర ప్రాంతాల వారు ఇక్కడి పరిశ్రమలో పనిచేస్తూ ఇక్కడే నివాసం ఉంటూ స్వంత ఇళ్లు లేకుండా కిరాయి ఇళ్లల్లో ఉంటూ ఇబ్బంది పడుతున్నారని అన్నారు.గతంలో గ్రామ సభ తీర్మాణం చేసినవిధంగా సర్వే నెంబర్ 120లోని ఏడెకరాల ప్రభుత్వ భూమిని ఇళ్ల స్థలాల కోసం కేటాయించి ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం చేసి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదేవిధంగా 9సంవత్సరాల క్రితం నిర్మాణం పర్తి చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పేదలకు కేటాయించకపోవడంతో అట్టి ఇడ్లు శిథిలావస్థకు చేరుతున్నాయని వాటిని వెంటనే పేదలకు కేటాయించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలోసిపిఎం సీనియర్ నాయకులు ఎరుకలి భిక్షపతి,శివగల్ల పాండు తదితరులు పాల్గొన్నారు.



# నానో యూరియాతో రైతులకు మేలు



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : రైతులు సాధారణ యూరియా వాడకని తగ్గించి నానో యూరియాని వాడితే ఖర్చులు తగ్గుతాయని మండల వ్యవసాయ అధికారి బానోత్ అనిల్ కుమార్ అన్నారు. ఆయన సోమవారం చిదేళ్ళ, వ్యవసాయ సహకార సంఘం, అనంతరం ఆగ్రో రైతు సేవ కేంద్రం సందర్శించి వారి సందర్భంగా మాట్లాడుతూ ఒక ఎకరానికి నానో యూరియా 500 ఎం.ఎల్ సరిపోతుంది. సాధారణ యూరియా చల్లడం వలన 35 శాతం మాత్రమే నత్రజని మొక్కలకు అందుతుంది మిగతాది ఆవిరైపోతుంది. నానో యూరియా పిచికారి చేయడం వలన 80% నత్రజని మొక్కలకు అందుతుంది. ఇది నేరుగా పిచికారి చేస్తాం కాబట్టి మొక్కలో ఉన్న ప్రతి భాగానికి భాగాలకు ఇది సులభంగా చేరుతుంది. నానో ఏరియా రసాయన ఎరువుల వాడకాన్ని కూడా తగ్గిస్తుంది. నానో యూరియా ని పిలకలు ఏర్పడే దశలో లేదా ముందు దశలో 2 నుంచి 4 మిల్లీమీటర్ల లీటర్ నీటిలో కలుపుకొని పిచ్చుకారి చేసుకోవాలి. నానో యూరియాని మూడు దశలలో పిచికారి చేసుకోవచ్చు. నాటు వేసిన 20 నుంచి 25 రోజులకు, పూత ప్రారంభ దశలో 45 నుంచి 50 రోజులలో తర్వాత 70 నుంచి 90 రోజులలో మూడు దఫాలుగా పిచికారి చేసుకోవచ్చు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి వికాస్ మరియు పిఏసిఎస్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఎర్రజెండా చేస్తున్న పోరాటాలలో భాగస్వామ్యమే

## అమరవీరులకు ఇచ్చే గొప్ప నివాళి

### మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ మండలం ఐలాపురం గ్రామ సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ గన్యా నాయక్ సంతాప సభను ఈరోజు నిర్వహించడం జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి మాజీ శాసనసభ్యులు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల హక్కుల కోసం, కార్మిక హక్కుల కోసం సిపిఎం నిర్వహించే పోరాటాలలో భాగస్వామ్య కావడమే అమరవీరులకు ఇచ్చి గొప్ప నివాళి అని వారు పేర్కొన్నారు. పేద ప్రజల హక్కుల కోసం కమ్యూనిస్టు పార్టీ నిర్వహించి నటువంటి ప్రజా ఉద్యమాలలో జీవితాంతం అహర్నిశలూ పోరాడి, సిపిఎం నాయకత్వంలో కూలి వర్గాల హక్కులను కాపాడుతూ ప్రజాస్వామ్య బాటలో నడిచిన గన్యా నాయక్ త్యాగాలు నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. ఆయన చూపిన దారిలో నడవడం ద్వారానే పేదల జీవన ప్రమాణాలు మెరుగుపరచగలుగుతాం. సామాజిక న్యాయం సాధన కోసం, కూలి, రైతు, బడుగు వర్గాల ఆత్మగౌరవం కోసం ఆయన పోరాటం ప్రతి ఒక్కరికి ప్రేరణని వారు తెలిపారు. ప్రతి పేదవాడి కల నిజం కావాలంటే, ప్రతి కూలివాడి చెమట గౌరవం పొందాలంటే, మనమంతా అమరవీరుల స్ఫూర్తిని ఆచరణలో పెట్టాలని వారు పిలుపునిచ్చారు. ప్రజల హక్కుల కోసం, సమానత్వ సమాజం కోసం గన్యా నాయక్ ఆదర్శాలను అనుసరిస్తూ మన పోరాటాన్ని కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవి నాయక్, సిపిఎం సీనియర్ నాయకులు పగిడోజు రామ్మూర్తి, మండల కమిటీ సభ్యులు నాగేశ్వరరావు శ్రీనివాస్ రెడ్డి సిపిఎం సీనియర్ నాయకులు హనుమానాయక్ ఉపసర్పంచ్ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ సాయన్న, మాజీ సర్పంచ్ సోమయ్య, కాళునాయక్, చిన్న సాయన్న, కృష్ణ,శ్రీను, రూపలా, రఘు, ఆశీర్వాదం, అప్పారావు, బిక్షం పాల్గొన్నారు.



# కల్వలపల్లి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందని ద్రాక్షేనా.....?

## - సమస్యలకు కల్వలపల్లి గ్రామం"కేరాఫ్" అడ్రస్ ..!



మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్వలపల్లి గ్రామం మహిళలకు అందని ద్రాక్షంగా మారిందని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండ శ్రీశైలం మండిపడ్డారు. సోమవారం మండలంలోని కల్వపల్లి గ్రామంలో ఇంటింటికి సిపిఎం కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని వీధులను పరిశీలించారు. కల్వలపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు, గ్రామ ప్రజలు వివిధ అవసరాలకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వాపోయారు. సమస్యలకు కల్వలపల్లి గ్రామం"కేరాఫ్" అడ్రస్ మారిందని ఆరోపించారు. గ్రామ ప్రజలకు కనీస వసతులు కల్పించకపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర అవస్థలను ఎదుర్కొంటున్నారని అవేదన వ్యక్తం చేశారు. కోట మైసమ్మ గుడి నుండి పుల్పల్పుల రోడ్డు వరకు, దోమల పెల్లి రోడ్డుకు ఇరువైపులా మురికి కాల్వ నిర్మాణం చేపట్టాలని కోరారు. పలు వీధులలో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పనుల నిర్మాణంకు నిధులను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామాలలో ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా చెప్తున్నా "ప్రజా ప్రభుత్వం" నినాదంకు బదులు పల్లెలకు పైసలు ఇయ్యలేని ప్రభుత్వమని ప్రచారం చేసుకుంటే బాగుంటుందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్, గ్రామ కార్యదర్శి వంటెపాక అయోధ్య,వంటెపాక రమేష్, రాజబాబు, యాదయ్య తదితరులు ఉన్నారు.

# జాతీయ కుటుంబ ప్రయోజన పథకంను సద్వినియోగం చేసుకోవాలి

## - రత్తిపల్లి మాజీ సర్పంచ్ మాధగోని రాజేష్ గౌడ్

మునుగోడు, మేజర్‌న్యూస్ : జాతీయ కుటుంబ ప్రయోజన పథకంను సద్వినియోగం చేసుకోవాలనీ రత్తిపల్లి మాజీ సర్పంచ్ మాధగోని రాజేష్ గౌడ్ కోరారు. సోమవారం మండలంలోని రత్తిపల్లి గ్రామంలో మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో ఇటీవల వివిధ కారణాలతో చనిపోయిన వారి ఇంటింటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను కలిసి, వారి కుటుంబంలో కుటుంబ పెద్ద పురుషుడైన, మహిళ అయినా చనిపోయి నట్లయితే ప్రభుత్వం కల్పిస్తున్న జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి దరఖాస్తు చేసుకోవాలనీ తెలిపారు. దీంతో 20 వేల రూపాయల ఆర్థిక సహాయం వస్తుందన్నారు. పూర్తి వివరాలకు సంబంధిత పంచాయతీ కార్యదర్శి ద్వారా ఎమ్మార్వోకు దరఖాస్తు చేసుకోవాలని కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు.



# రేషన్ డీలర్లకు ఐదు నెలల కమిషన్ వెంటనే విడుదల చేయాలి



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలో రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం, వివిధ గ్రామాలలో ప్రభుత్వ సౌక ధరల దుకాణాలను నడుపుతున్న రేషన్ డీలర్లకు గత ఐదు నెలల నుండి రేషన్ డీలర్ల కమిషన్ ఇవ్వడం లేదని వెంటనే విడుదల చేయాలని సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండల తాసిల్దార్ ధరావత్ లాలు నాయక్‌కు సోమవారం రేషన్ డీలర్లు అధ్యక్షుడు బెల్లంకొండ లక్ష్మి, ప్రధాన కార్యదర్శి జె శ్రీనివాస్. కోశాధికారి ఎం సర్వయ్య ఆధ్వర్యంలో రేషన్ డీలర్లు వినతి పత్రం తాసిల్దార్ లాలూ నాయక్‌కు అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ డీలర్లకు ఏప్రిల్ నెల నుండి 5 నెలల కమిషన్ రావడంలేదని రేషన్ డీలర్లు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వారన్నారు, ప్రభుత్వ ఉత్తర్వులు అనుగుణంగా రేషన్ డీలర్లు బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని మూడు నెలల బియ్యం ఒకేసారి ప్రజలకు ప్రభుత్వం అందజేయడంతో ఉదయం 7 గంటల నుండి రాత్రి పది గంటల వరకు పారదర్శకంగా పంపిణీ చేయడం జరిగిందని వారన్నారు, ప్రభుత్వం ఐదు నెలల నుండి రేషన్ డీలర్లకు కమీషన్ విడుదల చేయకుండా రేషన్ డీలర్లను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ప్రతి నెల కమిషన్ డీలర్లకు బ్యాంకు ఖాతాలో జమ చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరుకుంటున్నామని అన్నారు. ఇప్పటికైనా దయా గుణంతో కేంద్ర ప్రభుత్వం. రాష్ట్ర ప్రభుత్వం, రేషన్ డీలర్లకు ఇచ్చే కమిషను వేరువేరుగా కాకుండా పాత పద్ధతిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్ల కమిషన్ ఒకేసారి విడుదల చేయాలని రేషన్ డీలర్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను వేడుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ నీళ్లు రాక గ్రామపంచాయతీ ముందు

# ఖాళీ బిందెలతో ధర్నా చేసిన గ్రామస్తులు

## - అధికారుల దృష్టికి తీసుకుపోయినా ఫలితం శూన్యం అవడంతో ఆగ్రహించిన ప్రజలు

నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామానికి మిషన్ భగీరథ నుండి వచ్చే త్రాగునీర గత కొన్ని రోజుల నుండి సరఫరా కాకపోవడంతో సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ఖాళీ బిందెలతో గ్రామస్తులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుద్ధమైన తాగునీటిని అందించాలన్న రాష్ట్ర ప్రభుత్వ హామీ ఒలికిపోతున్న నేపథ్యంలో, గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు తాగునీటి హామీలతో మా వద్దకు వచ్చే నాయకులు, ఇప్పుడు మాకు కనీసం తాగు నీరు కూడా అందించలేకపోతున్నారన్నారు. మిషన్ భగీరథ కింద నీళ్లు రావాలి అంటే ఇలా ధర్నా చేయాల్సిన పరిస్థితి ఎందుకు వస్తోంది ? అంటూ వారు ప్రశ్నించారు. మహిళలు, వృద్ధులు, చిన్న పిల్లలు సైతం ఈ నిరసనలో పాల్గొన్నారు. పంచాయతీ సిబ్బంది, అధికారులపై నిరసనకారులు అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం శూన్యం అవడంతో ఆగ్రహించిన గ్రామస్తులు ధర్నా చేపట్టినట్లు వారు తెలిపారు. అధికారులు తక్షణమే స్పందించి మిషన్ భగీరథ నీటి సరఫరా పునరుద్ధరించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. గ్రామానికి త్రాగునీరు వెంటనే అందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గాడుదుల రజిత లింగరాజు యాదవ్, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఇరుగు అంజయ్య, మాజీ వార్డ్ మెంబర్లు నారాయణ, అనిల్, లింగయ్య, ఎస్ఎంసి మాజీ చైర్మన్ అంజయ్య, రామస్వామి, సందీప్ కుమార్, వెంకటయ్య, లింగయ్య, మహేష్, ఉపేంద్ర, సూరమ్మ, సైదమ్మ, గౌరమ్మ, పద్మ, మల్లమ్మ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# 8వ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : అజీవ మహిళ రైతు ఉత్పత్తి దారుల కంపినీ లిమిటెడ్ యొక్క 8వ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలోని రైతు వేధికలో పీస్ సంస్థఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అజీవ మహిళ రైతు ఉత్పత్తి దారుల కంపినీ లిమిటెడ్ యొక్క 8వ సర్వసభ్య సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ రైతులంతా కెమికల్ వ్యవసాయం కాకుండా ప్రకృతి వ్యవసాయం చేయలని కోరారు. సేంద్రియ ఎరువులతో వ్యవసాయం చేయాలని, తక్కువ ఖర్చుతో ఎక్కువ పంట పండిచాలని కోరుతూ మహిళలు అన్ని రంగాలతో పాటు వ్యవసాయ రంగంలో కూడా రాణించాలని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కోరారు. అనంతరం డి.డి.ఎం రవీందర్ మాట్లాడుతూ ఎఫ్‌బిఓ సంస్థలు వ్యాపారం ద్వారా ఎదగాలని కొత్త కొత్త వ్యాపారాలను చేపట్టాలని సూచించారు. పాలను పన్నీరుగా తయారు చేసుకుని పాల ఉత్పత్తులను, విలువ ఆధారిత పంటలను పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ చైతన్య, అజీవ సంస్థ చైర్‌పర్సన్ జి.ఎల్లి బాయి, సెక్రటరీ కే.స్వరూప, సీఈఓ కె.మహేష్, తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పవిత్రకు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : పెన్‌పహాడ్ జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న మారం పవిత్రకు కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రకటించినది కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏటా ప్రకటించే జాతీయో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు సూర్యాపేట జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల టీచర్ మారం పవిత్రకు లభించినది కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏట ప్రకటించే జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 150 మంది ఉపాధ్యాయులు జాతీయ అవార్డుకు దరఖాస్తులు చేసుకోగా వారిలో సూర్యాపేట జిల్లాకు చెందిన మారం పవిత్రను జాతీయ ఉత్తమ 2025 సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండలం జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయురాలుగా మారం పవిత్ర పనిచేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు దరఖాస్తులు కోరిన నేపథ్యంలో ఆమె అవార్డుకు దరఖాస్తు చేసుకున్నారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయురాలుగా గుర్తింపు రావడంపై మారం పవిత్ర స్పందించారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఏకైక కేంద్ర ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని ఆమె తెలిపారు. సూర్యాపేట జిల్లాకి కేంద్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం పట్ల జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ అవార్డులకు వివిధ రాష్ట్రాల నుంచి మొత్తం 45 మంది టీచర్లను కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసింది.

# మిర్యాలగూడ సుందర్ నగర్ విచ్చలవిడిగా బెల్ట్ షాపులు

## మద్యం, గంజాయి మత్తుతో జోగుతున్న యువకులు

## యువత మంచి మార్గంలో నడిచేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి

## సామాజిక కార్యకర్త ఆకారపు సైదులు



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ పట్టణంలో పేరుకే సుందర్ నగర్ కాలనీఅని, వార్డు జనాభా సుమారు 2500 ఉంటే అక్రమంగా బెల్టు షాపులు 23 జోరుగా నిర్వహిస్తున్నారని మిర్యాలగూడ పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త ఆకారపు సైదులు ఆరోపించారు. మిర్యాలగూడ పట్టణంలోని సుందర్ నగర్‌లో సోమవారం ఆకారపు సైదులు నివాసంలో కాలనీవాసులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సైదులు మాట్లాడుతూ మద్యం, గంజాయి మత్తులో యువకులు రాత్రివేళ కాలనీకి వచ్చే, పోయే వారి దగ్గర దౌర్జన్యంగా వసూలు చేస్తూ హంగామా సృష్టిస్తున్నారని ఆరోపించారు. అసాంఘిక కార్యక్రమా లకు కాలనీ నిలయంగా మారిందని, కొందరు పోకిరీలు మహిళల పట్ల అసభ్యక రంగా ప్రవర్తిస్తూ, అరాచకాలకు పాల్పడుతున్నారన్నారు. సుందర్‌నగర్ కాలనీ అతి సమీపంలోనే ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్ ఉందన్నారు. అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి బెల్టు షాపులు, గంజాయి మత్తు పదార్థాలు అరికట్టాలని, సుందనగర్ కాలనీ యువకుల జీవితాలు నాశనం కాకుండా కాలనీయువత మంచి మార్గంలో నడిపించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆకారపు సైదులు కోరారు. పోలీసులు సుందర్‌నగర్ కాలనీలో ప్రత్యేక నిఘా ఉంచి అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయాలని కోరారు. ఈ సమావేశంలో పెరుమాండ్ల కుమారి, లక్ష్మమ్మ, వెంకటయ్య, మల్లయ్య, కొండల్, నీలకంఠం పాల్గొన్నారు.

# టై, బెల్టులు, పౌచ్ కిట్స్ అందజేయడం అభినందనీయం

నూతనకల్, మేజర్‌న్యూస్ : అక్షర ఫౌండేషన్ సూర్యాపేట వారి ఆధ్వర్యంలో డాక్టర్ రాజమనోహర్ రెడ్డి, బాలాజి హాస్పిటల్ సూర్యాపేట వారి సౌజన్యంతో మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టై, బెల్టులు, పౌచ్ కిట్స్ మండల విద్యాధికారి బానోతు రాములు నాయక్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహ కలిగి ఉండాలని, సామాజిక సేవలో ఉన్న ఆనందం ఎక్కడ దొరకదని తెలిపారు.విద్యార్థుల చదువుకు ప్రాథమిక పాఠశాలే పునాది అని చక్కటి భవిష్యత్తు ఇక్కడే ప్రారంభమవుతుందని, విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లిదండ్రులు ఉపాధ్యాయులదే అన్నారు. విద్య, వైద్య, క్రీడా, సాంస్కృతిక, సామాజిక రంగాలలో విశేష సేవలందిస్తున్న అక్షర ఫౌండేషన్‌ను, బాలాజీ హాస్పిటల్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కామనిపల్లి విద్యాసాగర్, అక్షర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు యాస రాంకుమార్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ గౌతమ్, డాక్టర్ స్పందన, ఇరుగు సోమయ్య, యాదగిరి, నాగిరెడ్డి శ్రీలత, నాగరాజు, రేణుక, జయమ్మ, సిరి చందనలు పాల్గొన్నారు.



# రైతులకు తక్షణమే యూరియా అందించాలి

## పంటల దిగుబడులను కాపాడాలి

## సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా




మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : రైతులకు తక్షణమే యూరియా అందించి పంట పొలాలను కాపాడాలని సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా సోమవారం స్థానిక ఏ ఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో 15 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా కేంద్రం కేవలం 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించిందని ఇప్పటి వరకు కేవలం 5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే అందించిందన్నారు. యూరియా కొరత తీవ్రంగా ఉందని, పంటలు సాగు చేసుకొని రైతులు యూరియా కోసం ఎదురుచూస్తున్నారన్నారు. నెల రోజులుగా సొసైటీల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న యూరియా దొరకటం లేదన్నారు. ఇప్పటికే పంట ఏపుగా పెరుగుతుందని ఇలాంటి సమయంలో యూరియా చల్లక పోతే పంట నష్ట పోయే అవకాశం ఉన్నదని దాని ఫలితంగా పంట దిగుబడి తగ్గుతున్నదని అవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే రెండు దఫాలుగా యూరియా చల్లాల్సిండిగా యూరియా కొరత కారణంగా ఒకసారి కూడా చల్లలేదని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఇదే సమస్య తీవ్రంగా ఉందని, రాష్ట్రానికి కేటాయించిన యూరియాను తెప్పించడంలో బిజెపి ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న యూరియా కొరత తీరలేదని విమర్శించారు. సకాలంలో రైతులకు యూరియా అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం యూరియా పంపిన విషయంలో సాకులు చెప్పి తప్పించుకుంటుందని, ఇలాంటి విషయాల్లో కూడా మత రాజకీయం చేస్తుందని ధ్వజమెత్తారు. రైతులుగా అవసరమైన యూరియాను అందించేందుకు కేంద్ర మంత్రులు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి అవసరమైన ఏరియా తెప్పించాలని డిమాండ్ చేశారు. వచ్చిన యూరియా రైతులకు ఇబ్బందులు పెట్టకుండా అందించాలని సూచించారు. యూరియా కొరత నివారించకపోతే భవిష్యత్తులో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రవి నాయక్, పట్టణ వన్ టౌన్ టూ టౌన్ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, భావండ్ల పాండు, తిరుపతి రామ్మూర్తి, ఊర్మిళ, అరుణ, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, గోవింద్ రెడ్డి, గోవర్ధనా, కందుకూరి రమేష్, చౌగాని వెంకన్న, కృష్ణయ్య ఏసు, పులమ్మ, రాజ్యం, కరీం, లతీఫ్ పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల కమిషన్ డబ్బులు ఇప్పించాలని తహసీల్దార్‌కి వినతి పత్రం

## - తక్షణమే నిధులు విడుదల చేసి జమ చేయాలి

## - రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షులు ఉడుత సైదులు

మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత 5 నెలలుగా పెండింగ్ లో ఉన్న రేషన్ డీలర్ల కమిషన్ డబ్బులు ఇప్పించాలని సోమవారం స్థానిక ఇంచార్జ్ తహసీల్దార్ నెలపట్ల నరేష్‌కి మండల రేషన్ డీలర్ల సంఘం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమిషన్ డబ్బులు విడుదల చేసి డీలర్ల ఖాతాలలో జమ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షులు ఉడుత సైదులు, ప్రధాని కార్యదర్శి వనం యాదగిరి, కోశాధికారి పూల శాలిని, ఎదుల్ల వెంకటమ్మ, లక్ష్మమ్మ, పిట్టల రఘు పద్మ, ఎర్రమాద శ్రీను, అనంతుల లింగ స్వామీ, బీసం శ్రీశైలం, దొడ్డి సంతోష, ఎంపల్ల సత్యనారాయణ, ఎంపల్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# భాజపా మండల కార్యాలయం ప్రారంభోత్సవం

## – రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి, పూర్వ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య, జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రడ్డి



చౌటుప్పల్, మేజర్ న్యూస్ః
మండల కేంద్రంలోని భాజపా కార్యాలయ నూతన ప్రారంభోత్సవ కార్యక్రమాని మండల పార్టీ అధ్యక్షులు కైరంకొండ అశోక్ ఏర్పాటు చేశారు. కార్యమ్రానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి, పూర్వ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య, జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రడ్డి పాల్గోని కార్యలయం ప్రారంభించారు. ప్రతి భాజపా కార్యకర్త స్థానిక ఎన్నికలల్లో కార్యధీక్షతో కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాద్యక్షులు శాగ చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర, జిల్లా కౌన్సిల్ సభ్యులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకని మల్లేశం యాదవ్, దూడల బిక్షం,పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన, పూర్వ జిల్లా ఉపాద్యక్షులు రమణగోని శంకర్, పూర్వ జిల్లా కార్యదర్శి అలే చిరంజీవి, సింగిల్ విండో డైరక్టర్ దుర్క కృష్ణ , పూర్వ ఫోర్ లీడర్ పోలోజు శ్రీదర్, మండల ప్రధాన కార్యదర్శులు యాస అశోక్ రెడ్డి పబ్బతి శేఖర్, మండల ఉపాధ్యక్షులు నాటి మల్లేష్,కార్యదర్శి బర్మ నాగరాణి, నూనె మాధవి, దిండు భాస్కర్, కట్ట కృష్ణ, రాధరపు సత్తయ్య, బాల రత్నం సహదేవ్ పాల్గోన్నారు.

# జనరల్ స్టోర్స్ ప్రారంభించిన భాజపా రాష్ర ఉపాధ్యక్షులు మనోహర్ రెడ్డి



చౌటుప్పల్, మేజర్ న్యూస్ః
పట్టణ కేంద్రంలోని ప్రయాణికుల ప్రాంగణం దగ్గర శ్రీలక్ష్మి గణపతి కిరాణం జనరల్ స్టోర్స్ దుకాణాన్ని యజమానులు వనం ధనంజయ, వనం హరికృష్ణ ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి భాజపా రాష్ర ఉపాద్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి, పూర్వ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వ్యాపార రంగంలో చౌటుప్పల్ ఆర్థికంగా ఎదుగుతుందని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన నిత్యవసర సరుకులు అందించాలని యజమానులకు సూచించారు. కార్యక్రమంలో భాజపా జిల్లా ఉపాద్యక్షులు శాగ చంద్రశేఖర్ రెడ్డి, పూర్వ పురపాలక ఉప చైర్మన్ బత్తుల శ్రీశైలం దూడల భిక్షం, రమణగొని శంకర్, గుజ్జుల సురేందర్ రెడ్డి, ఉడుగు యాదయ్య, భిక్షమాచారి, జంగయ్య, పట్టణ, మండల అధ్యక్షులు కడారి కల్పన-ఐలయ్య యాదవ్, కైరంకొండ అశోక్, పూర్వ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీదర్ బాబు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు బాల్యం వెంకట చలపతి, బిజేవైయం నాయకులు దిండు భాస్కర్ తదితరులు పాల్గోన్నారు.

# జాతియ స్థాయి కరాటే పోటిల్లో ప్రతిభ కనభరచిన కృష్ణవేణి విద్యార్థులు

చౌటుప్పల్, మేజర్ న్యూస్ః
విద్యార్థులు విద్యాతో పాటు యుద్ద కళలు నేర్చుకోవడం చేత శారీరక దృడత్వం, మనోధర్యం పెంపోంది తమకు తాము రక్షించుకొవడానికి దోహదపడుతుందని కృష్ణవేణి పాఠశాల కరస్పాండెట్ గుత్త కవిత-గోపాల్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో



జరిగిన జాతియ స్థాయి కుంగుఫ్, కరాటే పోటిలల్లో పట్టణ కేంద్రానికి చెందిన కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి బంగారు, వెండి, కాంస్య పతకాలను కైవసం చేసుకున్నట్లు తెలిపారు. అండర్ కటన్ 12వ విభాగంలొ ఎల్ దాన్యశ్రీ, జీ నవీణ్, బంగారు పతకం సొంతం చేసుకున్నట్లు తెలిపారు. 15 మంది విద్యార్థులు వెండి కాంస్య పతకాలు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ఆవరణంలో కృష్ణవేణి పాఠశాల కరస్పాండెట్ గుత్త కవిత-గోపాల్ రెడ్డి విద్యార్థులకు పతకాలను అంధించి అభినందనలు తెలిపారు. వారు మాట్లాడుతూ.. యుద్ద కళల ద్వారా మంచి ఆరోగ్యం, మేధస్సు మేరుగు పడి ఏకాగ్రత పోందుతారని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాద్యాయులు వి రమేష్, శిక్షకులు వి అనిల్, అద్యాపకబృందం, విద్యార్థులు పాల్గోన్నారు.

# పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేత



నాగారం మేజర్ న్యూస్ : ప్రభుత్వం నుండి రేషన్ డీలర్లకు రావాల్సిన 5 నెలల కమిషన్ రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న 5 నెలల కమిషన్ విడుదల కొరకు రాష్ట్ర కమిటీ ఇచ్చిన ఆదేశాల మేరకు నాగారం మండల తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులుగా పనిచేస్తూ ఉన్నటువంటి రేషన్ డీలర్లకు ఐదు నెలల పెండింగ్ బకాయిలు విడుదల కాక హామాలీల దిగుమతి చార్జీలు, రూమ్ రెంట్లు కూడా కట్టుకోలేని పరిస్థితిలో ఉన్నామని వెంటనే పెండింగ్ బిల్లులు విడుదల చేసి తమను ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కన్నెబోయిన లింగయ్య, ఉపాధ్యక్షురాలు పుష్పాంజలి, ప్రధాన కార్యదర్శి వినీత, కార్యవర్గ సభ్యులు వెంకట్‌రెడ్డి, ఉప్పలయ్య, సూర్యయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మందుల సామెల్



తిరుమలగిరి మేజర్‌న్యూస్ : తిరుమలగిరి మండల కేంద్రంలోని తాటిపాముల గ్రామంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ పర్యటించారు. అనంతరం రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్ యాదవ్ ఎంపి నిధులతో 20 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, తుంగతుర్తి మీడియా ఇచ్‌చార్జి కందుకూరి లక్ష్మయ్య, తహసీల్దార్ హరిప్రసాద్, గ్రామశాఖ అధ్యక్షులు క్రిష్ణ, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన



చింతలపాలెం,మేజర్‌న్యూస్ః మండలంలోని నక్కగూడెం గ్రామంలో ఏర్పాటు చేస్తున్న హెల్త్ సబ్‌సెంటర్ నిర్మాణ పనులకు సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరాల కొండారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి శంకస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెల్త్ సబ్‌సెంటర్ ఏర్పాటుతో ప్రజలు ప్రాథమిక ఆరోగ్య సౌకర్యాలు గ్రామంలోనే అందుబాబటులోకి వస్తాయన్నారు. హెల్త్ సబ్ సెంటర్ ఏర్పాటుకు స్థలాన్ని అందించిన తోట అంజయ్య, మల్లోజు శంకరాచారిని వారు అభినందించారు. సంబర్ సెంటర్ నిర్మాణానికి రూ. 20లక్షలను 15వ ఆర్థిక సంఘం నుండి నిధులు మంజూరు చేయించిన మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి జామాచోక్లా నాయక్, మాజీ సర్పంచ్ బాదె కాశయ్య, చిలకల శ్రీనివాసరెడ్డి, లకావత్ సైదులు, దేశినేని రామారావు, నాగేశ్వరరావు, లాలు, రుక్మానాయక్, పప్పుజాన్,తొండపు శ్రీనివాసరెడ్డి, సైది, హుస్సేన్, తిరుపతిరావు, బత్తుల సైదిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, దొంగల కార్తీక్, ఏఎన్ఎం, ఆశా కార్యకర పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల కమీషన్‌ను విడుదల చేయాలి

బొమ్మలరామారం, మేజర్‌న్యూస్ :గత ఐదు నెలలుగా రేషన్ డీలర్లకు కమీషన్ రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తక్షణమే రేషన్ డీలర్ల కమీషన్ మంజూరు చేయాలని మండల రేషన్ డీలర్ల సంఘంలో మండల కేంద్రంలో తహాశీల్దారు కార్యాలయంలంలో తహాశీల్ధారు శ్రీనివాసరావు, ఆర్ఐ వెంకట్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా మండల రేషన్ డీలర్ల సంఘం మండల శాఖ అధ్యక్షుడు ధీరావత్ ధశరథ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇస్తానన్న గౌరవవేతనం ఇవ్వడంలేదని కనీసం ప్రతినెల కమీషన్ కూడా 5 నెలలుగా రావడంలేదన్నారు. ప్రభుత్వ ఆదేశాలతో 3 నెలల బియ్యం ఎన్నో సాధక భాదకాలు ఓర్చుకుని పంపిణా చేశామన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ ఆవేదను అర్థం చేసుకుని కమీషన్‌ను వెంకటే మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

# ఘనంగా బోనాల కనకదుర్గమ్మ జాతర

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో బోనాల, కనకదుర్గమ్మ జాతరను గ్రామ ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. జాతరలో భాగంగా మహిళా భక్తులు గ్రామదేవతలకు చీరసారెలు సమర్పించి మొక్కులను చెల్లించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రాధికఅరుణ్ కుమార్ దేశ్‌ముఖ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయ భవనాల నిర్మాణ పనులకు శంకుస్థాపన

## – శంకుస్థాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

అడవిదేవులపల్లి,మేజర్‌న్యూస్ః మండలలోని మొల్కచర్ల గ్రామపంచాయతీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన పనుల జాతరలో భాగంగా గ్రామపంచాయతీ, అంగన్‌వాడి కేంద్రాల భవన నిర్మాణ పనులకు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ కార్యాలయాల నూతన భవనాల ఏర్పాటుకు కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపిడివో మాతంగి రమేష్, ఎంపిడివో మోసిన్‌బిన్‌అహ్మద్, పంచాయతీ కార్యదర్శి రవికుమార్, పంచాయతీరాజ్ డిఈ,ఏఈ సతీష్, ఐసిడిఎస్ సిడిపివో, సూపర్‌వైజర్,గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

కిట్స్‌లో ఘనంగా బీటెక్ ప్రథమ సంవత్సరం

# విద్యార్థినులకు అవగాహన సదస్సు



కోదాడ, మేజర్‌న్యూస్ : గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడుకున్న నాణ్యమైన సాంకేతిక విద్యను అందించటమే కోదాడ కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల లక్ష్యమని కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ అన్నారు. కళాశాలలో బీటెక్ ప్రథమ సంవత్సర విద్యార్థులకు సోమవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మాట్లాడారు. ప్రతి విద్యార్థికి ఉద్యోగం ఉపాధి కల్పించే విధంగా విద్యను అందించడమే కళాశాల ధ్యేయమన్నారు. కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మొట్టమొదటి మహిళా ఇంజనీరింగ్ కళాశాల అని రెండు దశాబ్దాల నుండి వందలాది మంది విద్యార్థినులు ఇంజనీరింగ్ విద్యను పూర్తి చేసుకుని నేడు ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నారని వారిని ఆదర్శంగా తీసుకొని ప్రస్తుత విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళ పల్లి గాంధీ మాట్లాడుతూ కళాశాలలోని వసతులను వినియోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. కళాశాలలో చదువులతోపాటు కరికులం, కోకరికులం అంశాలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలిపారు. కళాశాలలో అర్హత కలిగిన అధ్యాపకులతో పాటు తో పాటు ల్యాబ్లు, డిజిటల్ లైబ్రరీ వంటి సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వివిధ విభాగాధిపతులు రమేష్, నరేష్ రెడ్డి, స్రవంతి, జనార్ధన్, శివాజీ, ఎజాజ్ అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు, తల్లి తండ్రులు పాల్గొన్నారు. కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

# ఆర్థిక ఇబ్బందులు ఉన్న సంక్షేమ పథకాలు ప్రభుత్వం కొనసాగిస్తుంది

### ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ రెడ్డి

### 146 మందికి కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పంపిణీ





కోదాడ, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నామని ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ రెడ్డి అన్నారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని 146 మంది లబ్ధిదారులకు ఒక కోటి 46 లక్షల పదహారువేల రూపాయల కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు ఆర్డీవో సూర్యనారాయణ, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, నియోజకవర్గంలోని అన్ని మండలాల పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

***వ్యవసాయ కూలీలతో ఆప్యాయంగా***

నడిగూడెం మండలం పర్యట నుండి వస్తున్న ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి రాయల సీంగారం గ్రామ శివారులలో పొలాలలో వేసుకుంటున్న మహిళలను చూసి కారు దిగి వారి వద్దకు వెళ్లి ఆప్యాయంగా వారిని పలకరించి ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. సన్న బియ్యంతో ఎంతో సంతృప్తికరంగా ఉన్నామని మహిళలు పద్మావతి రెడ్డికి తెలిపారు.

# నీలం బావిలో పది గొర్రెల అపహరణ



బీబీనగర్,మేజర్,న్యూస్ః గుర్తు తెలియని దుండగులు పది గొర్రెలను అపహరించిన సంఘటన మండలంలోని నీలం బావిలో చోటు చేసుకుంది.నీలం బావి గ్రామానికి చెందిన ఎర్రబోయిన బిక్షపతి తెలిపిన వివరాల ప్రకారంఈ నెల21న తన గొర్లను మందలో తోలి ఇంటికి వెళ్లాడు.బిక్షపతి అనారోగ్యంతో గొర్ల మందను తన కుమారుడిని చూసుకోమని చెప్పాడు.ఆదివారం ఉదయం భిక్షపతి తన గొర్ల మంద వద్దకు వెళ్లి చూడగా 10 గొర్రెల గుర్తు తెలియని దుండగులు అపహరించినట్లు వారు నిర్ధారించి వెంటనే పోలీసులుకు ఫిర్యాదు చేశారు.విషయం తెలిసిన వెంటనే గొర్రెల కాపర్ల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోము రమేష్ బాధితుని పరామర్శించి బాధితునికి తీరన నష్టం జరిగిందచి దుండగులు అపహరించిన గొర్రెల విలువ దాదాపు లక్ష రూపాయలకు పైగా ఉంటాయని ప్రభుత్వం వారిని ఆదుకోవాలని కోరారు.

# రేషన్ డీలర్ల కమీషన్ వెంటనే విడుదల చేయాలి

### రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గోస్కొండ సంజీవరావు



బీబీనగర్, మేజర్‌న్యూస్ ః పెండింగ్‌లో ఉన్న డీలర్ల కమీషన్ వెంటనే విడుదల చేయాలని కోరుతూ సోమవారం తహసీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డికి మండల రేషన్ డీలర్లు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గోస్కొండ సంజీవరావు మాట్లాడుతూ మూడు నెలల బియ్యం ఒకేసారి ఇచ్చినప్పటికి ఇప్పటి వరకు కమీషన్ రాలేదని అన్నారు.కమీషన్ రాకపోవడంతో రేషన్ డీలర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొటున్నారని తెలిపారు. ఇప్పటికైన ప్రభుత్వం తమపై దృష్టి సారించి తమకు రావల్సిన కమీషన్ వెంటనే విడుదల చేయాలని కోరారు.తహసీల్దార్ వెంటనే స్పందించి జిల్లా అధికారులతో మాట్లాడి కమీషన్ వెంటనే విడుదల చేయిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అనురాధ, బాలమణి, జేపిపోతుల జ్యోతి, సందెల శారత, శివకోటి ప్రభాకర్ చారి ముత్యాలు, బాలమల్లేష్, బుర్రి రవి, రమేష్, రవీందర్, శారద తదితరులు పాల్గొన్నారు.

# అర్హులు దరఖాస్తు చేసుకోవాలి

నిడమనూరు, మేజర్‌న్యూస్ : జాతీయ కుటుంబ ప్రయోజనా పథకానికి అర్హులైన అభ్యర్థులు తాసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తాసిల్దార్ జంగాల కృష్ణయ్య సోమవారం పేర్కొన్నారు. 18 నుండి 58 సంవత్సరాల వయస్సు గల ఇంటి పెద్ద మరణించినట్లయితే ఆ కుటుంబంలోని మహిళ దరఖాస్తు చేసుకోవడానికి అర్హూరాలని వారు తెలిపారు. 2017 ఏప్రిల్ ఒకటి తర్వాత ఇంటి యజమాని మరణించినచో ఆ కుటుంబంలోని మహిళ దరఖాస్తు చేసుకోవడానికి అర్హూరాలని వారు తెలిపారు. దరఖాస్తుదారులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం(60 వేల లోపు), యజమాని మరణ ధ్రువీకరణ పత్రం, బ్యాంకు పాస్ పుస్తకం వెంట తీసుకువచ్చి తాసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గాండ్ల రవి



బీబీనగర్,మేజర్,న్యూస్ః జాతీయ మానవ హక్కుల కమిటీ యాదాద్రిభవనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందిన గాండ్ల రవి సోమవారం నియమితులైన్నారు.ఈ మేరకు మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షులు యేల్లంల శ్రీధర్ చేతుల మీదగా నియాకమ పత్రాతం అందజేశారు.ఈ సందర్భంగా గాండ్ల రవి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జాతీయ అధ్యక్షులు మహ్మద్ యాసీన్,రాష్ట్ర అధ్యక్షులు బద్దిపడిగ శ్రీనివాస్ రెడ్డిలకు ప్రత్యేక కృజ్ఞతలు తెలియజేశారు.మానవ హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో భువనగిరి సదానంద్ గౌడ్,చీర ఐలయ్య,చెరుకు భాస్కర్ గౌడ్, కనబోయిన నాగరాజు,పెంటబోయిన వేణు,శ్రీకాంత్.నర్సింగ్,మల్లిఖార్జున్, వెంకటేష్, సిద్దు,ప్రేమ్ చంద్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# మండలస్థాయి కబడ్డీ ప్రారంభించిన గుడిపాటి సైదులు



తుంగతుర్తి మేజర్ న్యూస్ ః తుంగతుర్తి మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జిఎఫ్) క్రీడోత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న కబడ్డీ మండల స్థాయి క్రీడను వెంపటి ప్రాథమిక పాఠశాలలో సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బోయిని లింగయ్య, తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ చింతకుంట్ల వెంకన్న, ఎస్‌జిఎఫ్ మండల కార్యదర్శి పిడి యాకయ్య, నియోజకవర్గ కన్వీనర్ యాకయ్య, పిడిలు మల్లేష్, పుల్లయ్య, యాదయ్య, అంబేద్కర్, శ్రీనివాస్, కబడ్డీ క్రీడల దాతలు గాజుల యాదగిరి, శ్రీకాంత్, అంజయ్య, చంద్రయ్య, చంద్రమౌళి, వెంపటి గ్రామ సెక్రెటరీ వీరేందర్, వివిధ పాఠశాలల హెచ్‌ఎంలు, పిఈటీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉచిత మట్టి ప్రతిమల పంపిణీ

చౌటుప్పల్, మేజర్ న్యూస్ః
పట్టణ కేంద్రంలో త్రినిటి పాఠశాల ఆవరణంలో భారత్ సేవా సహకార ఫోరం ఆధ్వర్యంలో ట్రస్టు సభ్యులు బొబ్బిళ్ళ మురళి సమక్షంలో ఉచిత మట్టి ప్రతిమల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి పూర్వ పురపాలక చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొని మట్టి ప్రతిమల వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత్ సేవా సహకార ఫోరం సంస్థ పలు సేవా కార్యక్రమాలు చేసినట్లు తెలిపారు. సంస్థ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్‌ను అభినందిస్తూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో త్రినిటి విద్యా సంస్థల చైర్మన్, ప్రిన్సిపల్ కెవిబి కృష్ణరావు, డాక్టర్ ఉజ్జిని మంజుల, పోలోజు శ్రీలత-శ్రీనివాస్ చారి తదితరులు పాల్గోన్నారు.



సూర్య


# పోర్జరీ సంతకాలని నిరూపిస్తే దేనికైనా సిద్ధమే

## వారి వేసిన వేలిముద్రలను ఫారెన్సిక్ ల్యాబ్‌కు పంపాలి

## రజక కులస్తుల సమిష్టి నిర్ణయంతోనే భూమిని విక్రయించాలి

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : రూ. కోటి ఇవ్వాలని గడసంతల మల్లేశ్ డిమాండ్ చేసింది వాస్తవమే తమపై వస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్త వం రజక కులస్తుల వివరణరక్షణ కౌలుదారు హక్కుచట్ట (38 ఈ)లో బాగంగా వారసత్వం కింద సర్వేనంబర్లో లోని 376 లో సంక్రమించిన 41 ఎకరాల భూమిని రజక కులస్తుల సమిష్టి నిర్ణయంతోనే ఓ కంపెనీకి విక్రయించిన మాట వాస్తవమేనని రజక కులస్తులు గడసంతల వెంకటేశ్, కిష్టయ్య, శివరాజు, మల్లయ్య, శ్రీశైలం వివరించారు. ఫోర్జరీ సంతకాలు చేసి విక్రయించామని గడసంతల మల్లేశ్తోతో పాటు ఇతరులు చేస్తున్న ఆరోపనలు పూర్తిగా ఆవాస్తవమని అన్నారు. ఫోర్జరీ సంతకాలన్ని ఆరోపిస్తున్న వారి వేలిముద్రలను ఫోరెన్సిక్ ల్యాబ్లో పరీక్ష నిర్వహించి నిజనిర్ధారణ చేయాలని అన్నారు. విక్రయించడంతో పాటు కోర్టులో వేసిన దావాలో వారు సంతకాలు చేయలేదని నిరూపిస్తే ఏ శిక్ష వేసిన భరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. సోమవారం మండలంలోని మల్లాపురంలో మీడియాతో మాట్లాడారు. రజక కుల వస్తుడైన గడసంతల నారాయణ పేరిట 41 ఎకరాల భూమిని రక్షిత కౌలుదారు హక్కు చట్టం కింద హక్కులు సంక్రమించాయని అన్నారు. వారసత్వంగా వస్తున్న భూమి కావడంతో రజక కులస్తుల ఆమోదంతో ఆయనకు వారసులైన గడసంతల కిష్టయ్య, శివరాజ, మల్లయ్య, కొమ్మరాజు యాదగిరి పేరటి రిజిస్ట్రేషన్ చేసి ఓ కంపెనీకి విక్రయించింది వాస్తవమేనని అన్నారు. ఎకరానికి రూ. 1.30 లక్షలు రాగా వారసులందరికీ సమాన బాగస్వామి వాటా కింద పంపిణీ జరిగిందన్నారు. భూముల ధరలు పెరగడంతో 2021లో తమకు సరైన న్యాయం జరుగలేదని, న్యాయం కావాలని కోరుతూ హైకోర్టులో దావా వేశామని అన్నారు. ఈ క్రమంలో తమకు సరైన డబ్బులు ఇచ్చేందుకు కొనుగోలు చేసిన కంపెనీ నష్టపరిహారం ఇచ్చేందుకు ముందుకు వచ్చిందన్నారు. ఈ క్రమంలో అతిగా ఆశపడిన కేవలం ఎకరం భూమి కలిగిన గడసంతల మల్లేశ్ తమకు రూ. కోటి



కావాలని కంపెనీపై తమకు తెలియకుండానే కోర్టులో కేసు వేసిన్నట్లు తెలిపారు. దీనిపై తమకు నోటీసులు రాగా కోర్టులు ఆదారాలు సమర్పిం చగా గడసంతల మల్లేశ్ వేసిన దావాను కొట్టివేస్తూ 2024 డిసెంబర్ మాసంలో హైకోర్టు తమకు అనుకూల తీర్పును ఇచ్చిందన్నారు. దీంతో విసిగి చెందిన మల్లేశ్ తమ వారసుల పేర్లను ఫోర్జరీ సంతకాలు చేశారన్న డ్రామాకు సృష్టించి ఐటీవల పోలీస్ స్టేషన్లో తమపై పిర్యాదు చేశారని అన్నారు. పిర్యాదుకు స్పందించి వేలిముద్ర సంతకాల కలిగిన ఆధారాలతో పోలీస్ స్టేషన్కు సమర్పించామన్నారు. పోర్టరీ సంతకాలు చేసిన భూముల విక్రయించడంతో పాటు కోర్టులో దావా వేసిన సంగతి నిరూపిస్తే తాము దేనికైనా సిద్ధమేనని వారు మీడియాతో తెలిపారు. దీనిపై న్యాయ పోరాటానికి మల్లాపురం అధిక శాతం రజక కులస్తులు సిద్ధంగా ఉన్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో రజక కులస్తులు గదసంతల వెంకటేశ్, కిస్లయ్య, సత్యనారాయణ, ఆంజనేయులు, మల్లేశ్, శ్రీశైలం, కనకరాజు, కొమ్మరాజు యాదగిరి, భరత్ కుమార్, బొడ్డుపల్లి రాజు, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# స్ఫటిక లింగానికి పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి అనుబంధ ఆలయం శివాలయంలో శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వరుని ఆలయంలో సోమవారం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు. యాదాద్రి శ్రీలక్ష్మీ నారసింహ స్వామి వారి ఆలయంలో నిత్య పూజలు కొనసాగుతున్నాయి. యాదాద్రి కొండ పై అనుబంధ దేవాలయం శివాలయంలో పర్వత వర్ధిని శ్రీ రామలింగేశ్వరుడుకి అర్చకులు రుద్రాభిషేకం, రుద్ర హెూమం ప్రత్యేక పూజలు చేశారు. పార్వతీ దేవిని కొలుస్తూ శివాలయం ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలోని అర్చకులు కుంకుమార్చన జరిపారు. ఉదయం, శివునికి అభిషేక పూజలు నిర్వహించారు, వివిధ రకాల పూలతో బిల్వ పత్రాలతో, ప్రత్యేకంగా అలంకరించి, స్వామి వారిని ఆరాధించారు, వేద మంత్రోచ్ఛారణ చేత ప్రత్యేక మంగళ హారతులతో స్వామి వారిని కొలిచారు, అనంతరం స్వామి వారిని భక్తులకు దర్శింపచేశారు.

# మండల స్థాయి క్రీడ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే





మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మండలస్థాయి క్రీడ పోటీలను శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ప్రారంభించడం జరిగింది. సోమవారం అండర్ 14, 17బాలికలకు వాలీబాల్ కబడ్డీ కోకో పోటీలు మిర్యాలగూడ గవర్నమెంట్ జూనియర్ కాలేజీ నందు నిర్వహించడం జరిగింది ఎమ్మెల్యే క్రీడల్లో అద్భుత ప్రతిభ చూపించి మిర్యాలగూడ మండలాన్ని రాష్ట్రస్థాయిలో పేరు తేవాలని కోరడం జరిగింది.ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా క్రీడలు నిర్వహించాలని విద్యార్థులను ప్రోత్సహించాలని పీడిలను కోరడం జరిగింది. కార్యక్రమంలో మండల విద్యాధికారి లావూరి బాలు నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రవి నాయక్, పీడీలు శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రత్నం, మనోహరి, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ వ్యాప్తంగా పలు శంకుస్థాపనలు

## ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి





మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో పనుల జాతర కార్యక్రమంలో భాగంగా నియోజక వర్గ వ్యాప్తంగా అడవిదేవులపల్లి మండలం బంగారుకుంట తండాలి వద్ద నూతన అంగన్వాడీ బిల్డింగ్ శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం అడవిదేవులపల్లి మోల్కచర్ల గ్రామంలో నూతన అంగన్వాడీ బిల్డింగ్ శంకుస్థాపన చేశారు. అనంతరం దామరచర్ల మండలం బెట్టె తండా వద్ద నూతన అంగన్వాడీ బిల్డింగ్ శంకుస్థాపన చేసారు. అనంతరం మిర్యాలగూడ మండలం తకెళ్ళపాడు గ్రామంలో నూతన అంగన్వాడీ బిల్డింగ్ సీసీ రోడ్డు శంకుస్థాపన చేశారు. అనంతరం వేములపల్లి మండలం సల్కునూరు గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ బిల్డింగ్, అంగన్వాడీ బిల్డింగ్ శంకుస్థాపన చేశారు. అనంతరంమాడుగుల పల్లి మండలం పాములపాడు గ్రామంలో నూతన అంగన్వాడీ గ్రామ పంచాయతీ బిల్డింగ్స్ శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన అతి తక్కువ సమయంలోనే ప్రజలకు సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇలా అనేక సంక్షేమాలు పేద ప్రజలకు అందించి ప్రజా ప్రభుత్వంగా ప్రజల మన్ననలు అందుకుంటుంది అని అన్నారు. అలాగే మారు మూల గ్రామాలలో పేద పిల్లలకు పౌష్టిక ఆహారం అందించే లక్ష్యంగా నూతన అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది అని అన్నారు. పిల్లలకు మొదటి అక్షరాలు నేర్పించే పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలు కావున ప్రతీ గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# తహాశీల్దార్ కార్యాలయంలో వసూళ్ల పై ఆర్డీవో విచారణ

మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ తహాశీల్దార్ కార్యాలయంలో అక్రమ వసూళ్ల దందా పై ఆర్డీవో కృష్ణారెడ్డి విచారణ చేపట్టారు. అక్రమ వసూళ్ళ సంఘటనపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఆర్డీవో కృష్ణారెడ్డి స్థానిక తహాశీల్దార్ కార్యాలయం సందర్శించి బాధితుల నుంచి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, ప్రజల నుండి సర్టిఫికెట్ల కోసం డబ్బులు డిమాండ్ చేస్తూ ఎవరైనా అధికారులు, సిబ్బంది అక్రమ వసూళ్లకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు ప్రజాసేవ కోసమే ఉంటాయని, వసూల కోసం కాదని అధికారులు గుర్తించుకోవాలని హెచ్చరించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం అయినట్లయితే తహశీల్దార్ పై కూడా శాఖ పరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందన్నారు. పూర్తి నివేదికను సిద్ధం చేసి కలెక్టర్‌కు సమర్పించనున్నట్లు, ఆ నివేదిక ఆధారంగా తదుపరి శాఖపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు.

